# కొంచెం ఆలోచించు,.............

భగవంతుడు నిన్ను తనవాడిగా ఎందుకు

చేసుకున్నాడో కేవలం అదే చేయండి,....................?

బాబా వలె నీవు కూడా అవతరించిన ఆత్మవు.

కనుక మీ జీవితము, మీ కర్మలు దివ్యము మరియు

అలౌకికము.......................!

1. కొంచెం ఆలోచించు ?!!!

నీవు తండ్రి సమానంగా కావాలి, తండ్రి వలెనే నీవు అందరికీ శాంతి దానమివ్వాలి..........

అందువలన నీవు శాంతి భండారముగా తయారవ్వు..........

ప్రపంచములోని ఏ విషయమూ నీ శాంతిని భంగము చేయరాదు.........

అశాంతి ఆత్మలు నీ ముందుకు వస్తే శాంతపడి వెళ్లాలి.........

2. అవ్యక్త దినము

ఈ రోజు స్మృతి దినము. నీవు తండ్రి సమానము ఫరిస్తాగా కావాలి.

నీవు ఈ భూమి(దేహ) ఆకర్షణ నుండి అతీతమైపో............................

ఈ రోజు స్వయం నీకు నీవు ఏదైనా ప్రతిజ్ఞ చెయ్యి..........................

స్మృతిదినము నీ జీవితధారను పరివర్తన చెయ్యాలి.....................................

3. కొంచెం ఆలోచించు ?!!!

నీవు భగవంతుని వద్దకు ఎందుకు వచ్చావు..........

భగవంతుని పొందుకొని నీవు ఏమేమి చెయ్యాలనుకున్నావు.........

4. కొంచెం ఆలోచించు ?!!!

భగవంతుడు నీ స్నేహితుడై నీ వద్దకు వచ్చాడు..............

వారి స్నేహము ద్వారా నీవు ఏ లాభము తీసుకుంటున్నావు............

5. కొంచెం ఆలోచించు ?!!!

నీవు నీ అమూల్య జీవితమును ఎందుకు సమర్పించావు...........

సమర్పితమై నీ లక్ష్యమును పొందుటకు నీవు ఏం చేస్తున్నావు.............

6. కొంచెం ఆలోచించు ?!!!

ఏ భగవంతుని పొందుటకు నీవు నీ సర్వస్వమును త్యాగము చేయుటకు తయారుగా ఉండినావో, ఆ భగవంతుని పొందుకొని ఇప్పుడు నీవు ఏం



చేస్తున్నావు?

7. కొంచెం ఆలోచించు ?!!!

నీకు ఈ బ్రాహ్మణ జీవితపు ఒక్కొక్క క్షణము ఎంత మూల్యవంతమో,..............

నీవు అందులో నీ శ్రేష్ఠ భాగ్యమును ఎలా తయారుచేసుకుంటున్నావో,...............

8. కొంచెం ఆలోచించు ?!!!

కర్మక్షేత్రములో తేలికగా ఉండుటే సత్యమైన జ్ఞానము...............................

తేలికగా ఉండువారే కర్మయోగులుగా కాగలరు......................................

కర్మయోగులుగా ఉండువారే కర్మలలో అనాసక్తులుగా ఉంటారు,

వారే కర్మాతీతులుగా కాగలరు.........................

కనుక మీ కర్మలను ఒక ఆటగా చేసుకోండి....................................

9. కొంచెం ఆలోచించు ?!!!

ఏ వ్యక్తి తన బాధ్యతల పట్ల సచేతనంగా ఉంటాడో, అతని నిర్లక్ష్యము సమాప్తమైపోతుంది.............

అటువంటి వ్యక్తియే కర్మనిష్ఠునిగా ఉంటాడు, ఎక్కడ కర్మనిష్ఠత ఉంటుందో, అక్కడ సఫలత ఉంటుంది........

10. కొంచెం ఆలోచించు ?!!!

నీ లక్ష్యాన్ని ఎంతో మహోన్నతంగా చేసుకొని, ఆ లక్ష్యాన్ని పొందుటకు ఎంత లగ్నమైపోవాలంటే వ్యర్థము కొరకు సమయమే మిగలరాదు...................

ప్రపంచములో అత్యంత పెద్ద విషయము(సమస్య) కూడా ఆటగా అనిపించాలి............

ప్రతి రోజు ఏదో ఒక స్లోగన్‌ను ఎదురుగా పెట్టుకుని ఆ మహావాక్యమును ప్రాక్టికల్‌లోనికి తీసుకుని రండి...........!!!

## 11. గుర్తుంచుకో !!!

నీవు విఘ్నాలను ఆహ్వానించావు..........

నీవు విఘ్నాల కంటే అధిక శక్తిశాలివి..............

విఘ్నాలు బలహీన సంకల్పాల రచన...............

నీ సంకల్పాలలో శక్తి నింపితే విఘ్నాలు దూది వలె ఎగిరిపోతాయి,...........

## 12. కొంచెం ఆలోచించు ?!!!

నీవు ఎంత గొప్ప ఆత్మవు..........

నీ పై భగవంతుని దృష్టి ఉంది.............

నీవు గొప్ప కర్తవ్యాలు చేస్తున్నావా !!..............

## 13. కొంచెం ఆలోచించు ?!!!

నీ మనస్సనే మందిరములో ఎప్పుడూ నిరాశ అనే అంధకారాన్ని రానీయకు..........

ఎందుకంటే నీవు అందరి జీవితాలలో ఆశాదీపాలను వెలిగించాలి.............

స్వయం భగవంతుడే నీ రక్షకుడు, సఫలత నీకు లభించిన వరదానము............

కనుక నీకు నిరాశ ఎలా కలుగుతుంది ?

## 14. కొంచెం ఆలోచించు ?!!!

నీవు ప్రభువు కృపకు పాత్రుడవయ్యావు............

స్వయం భగవంతుడే నిన్ను సంపన్నము చేయుటకు ఆహ్వానిస్తున్నాడు...........

భగవంతుని కళ్యాణకారి దృష్టి నీ పై పడింది,..........

అయితే నీవేం చేస్తున్నావో ఆలోచించు............

ఈ అవకాశమును పూర్తిగా వినియోగించుకొని స్వయం సంపూర్ణత వైపు సాగిపోతున్నావా............



## 15. కొంచెం ఆలోచించు ?!!!

భగవంతుడు నీ పై దయ చూపుతున్నాడు............

భగవంతుడు వేలాది భుజాలతో నీకు సహాయము చేయుటకు రెడీగా ఉన్నాడు.......................................

నీవు ఈ భాగ్యము నుండి ఎంత లాభము తీసుకుంటున్నావు...........................

## 16. కొంచెం ఆలోచించు ?!!!

భక్తిలో నీవు భగవంతునితో ఏ ఏ ప్రమాణాలు చేశావు...............................

ఇప్పుడు వాటిని పూర్తి చేయుటకు నీవేం చేస్తున్నావు..................................

## 17. కొంచెం ఆలోచించు ?!!!

నీవు ఎంత గొప్ప ఆత్మవు............

నీ మహానతకు తగినట్లు నీవేం చేస్తున్నావు.............

## 18. కొంచెం ఆలోచించు ?!!!

భగవంతుని దృష్టి నీ పై ఉంది..........

అయితే నీ దృష్టి ఎవరి పై ఉంది.........

భగవంతుని వదిలి నీ దృష్టి ఎక్కడికో ఎందుకు పోతుంది?

## 19. కొంచెం ఆలోచించు ?!!!

ఏ భగవంతుడైతే నీ జన్మ-జన్మల మనోకామనలు పూర్తి చేస్తూ వచ్చాడో............

ఆ భగవంతుని శ్రేష్ఠ కోరికను పూర్తి చేయుటకు నీ మనస్సులో ఉత్సాహముందా?...........

## 20. కొంచెం ఆలోచించు ?!!!

నీ తోడుగా ఉండి సహాయము చేయుటకు వాగ్ధానము చేసిందెవరు..........

మరి నీవెందుకు చింతిస్తున్నావు?............

**21. కొంచెం ఆలోచించు ?!!!**

నీ జీవితములోని ఈ అమూల్య క్షణాలు పరచింతనలో గడచిపోవుట లేదు కదా.........

పరదర్శనము నుండి నీకేం లభిస్తుంది?..............

**22. కొంచెం ఆలోచించు ?!!!**

బాబా హృదయములో నిన్ను స్వచ్ఛమైన వజ్రముగా చేయుటకు తీవ్రమైన అభిలాష ఉంది.........

నీవు బాబా శ్రేష్ఠ భావనలను అర్థము చేసుకొని వారి భావనలను పూర్తి చేస్తున్నావా.........

**23. కొంచెం ఆలోచించు ?!!!**

అందరి పాత్రలు ఫిక్స్ అయ్యి ఉన్నప్పుడు..........

నీవు పరచింతన ఎందుకు చేయాలి...........

**24. కొంచెం ఆలోచించు ?!!!**

బాబా నిన్ను ఎంతగా ప్రేమిస్తున్నాడు........

బాబా నిన్ను ఎలా చూడాలనుకుంటున్నాడు.........

అతనిని నీ ప్రేమలో బంధించుట ఎలాగో నీకు తెలుసా?............

**25. కొంచెం ఆలోచించు ?!!!**

నీ భాగ్యాన్ని తయారు చేసుకొను సువర్ణ సమయాన్ని పరచింతనలో గడపడం లేదు కదా.........

నీవు స్వచింతన ఎందుకు చేయలేకున్నావు..............

**ఆత్మీయత మరియు ఆత్మిక శక్తిని ధారణ చేసి ఆవేశమును వదలిపెట్టండి**



**26. కొంచెం ఆలోచించు ?!!!**

భగవంతుడు నీవాడై నీ వద్దకు వచ్చాడు........

ఈ ఈశ్వరీయ సహాయమును పూర్తిగా వినియోగించుకొనుట నీకు తెలుసా..........

**27. కొంచెం ఆలోచించు ?!!!**

భవిష్యత్తు ముందే ఫిక్స్ అయ్యి ఉన్నప్పుడు నీవు భవిష్యత్తు గురించి ఎందుకు చింతిస్తున్నావు...........

నీవు చింతించినందున భవిష్యత్తు మారిపోతుందా.............

**28. కొంచెం ఆలోచించు ?!!!**

నీకు తోడుగా ఎవరున్నారు..........

స్వయం సర్వశక్తివంతుడైన తండ్రే తోడుగా ఉన్నారు..........

అతడు తోడుగా ఉంటే బుద్ధి వేరేచోటికి వెళ్లగలదా.........

సదా జతలో ఉన్నాడని స్మృతిలో ఉంటే శక్తిశాలిగా ఉంటారు.............

**29. కొంచెం ఆలోచించు ?!!!**

నీవు ఎవరు, నీకెవరు తోడుగా ఉన్నారు..........

నీవు ఈ విశ్వానికి లైట్‌హౌస్‌వు..............

నీ పవిత్రత ద్వారా ఈ జగము ప్రకాశవంతమౌతూ ఉంది.........

నీవు సదా వెలుగుతున్న జ్యోతివై ఉంటే

ఈ జగములోని అంధకారము దూరమౌతూపోతుంది..........................

**30. కొంచెం ఆలోచించు ?!!!**

నీకిది గుర్తుందా.............

భవిష్యత్తులో నీవు వరదానీ వాక్యాలు పలుకవలసి వస్తుంది.............

మీ ఒక్కొక్క వాక్యము వినుటకు భక్తుల గుంపు కాచుకొని ఉంటుంది........

మీ ఒక్కొక్క మాట ఇతరుల దు:ఖము హరిస్తుంది..........
మీ మాటలలో ఇంతటి శక్తిని నింపుకోండి.........
మీ మాటలను ఇంత సుఖదాయిగా చేసుకోండి............

**31. కొంచెం ఆలోచించు ?!!!**

ఎవరైతే నీకు ప్రాణ దానమిచ్చారో..............
ఎవరైతే నీ తల పైన తన ఆశీర్వాదమునిచ్చు చేతినుంచారో...........
ఎవరి ఉపకారాలకు నీవు లెక్కలేనన్ని కృతజ్ఞతలు తెలిపావో........
వారిని నీవెందుకు మర్చిపోతావు.............

**32. కొంచెం ఆలోచించు ?!!!**

నీవు ఎవరు............. విశ్వమంతా పరివర్తన చేసేవాడివి..............
నీ ఒక్కొక్క మాట, ఒక్కొక్క సంకల్పము యొక్క ప్రభావము ఈ విశ్వము పై మరియు ప్రకృతి పై పడ్తుంది.......... నీకిది గుర్తుంటుందా............
నీ మాటలను, సంకల్పాలను విశ్వకళ్యాణకారిగా చేసుకో..............

**33. కొంచెం ఆలోచించు ?!!!**

ఎవరైతే నిన్ను ముల్లు నుండి పుష్పముగా చేశారో............
ఎవరైతే నీ జీవితాన్ని తన ప్రేమామృతముతో తడిపారో..........
ఎవరైతే నీ జన్మ--జన్మల దాహాన్ని తీర్చారో............
వారి స్మృతిలో నీవెందుకు మగ్నమైపోవు?..............

**34. కొంచెం ఆలోచించు ?!!!**

నీవెందుకీ విషయాలు మర్చిపోతావు...........
ఈరోజు మరలా 5 వేల సంవత్సరాల తర్వాతనే వస్తుంది..........

**ఆకారి రూపధారులై సాకార కర్తవ్యములోకి రండి - వారు ఆకర్షణమూర్తులైపోతారు !**



ఈ సమయములోనే నీవు జన్మ-జన్మలకు సర్వ ఖజానాలతో జోలె నింపుకోగలవు..........
ఇది ఈశ్వరీయ ప్రాప్తులను ప్రాప్తి చేసుకొను సమయము..........
నీవు అతనితో ఎంత సమయము కావాలంటే అంత సమయము కలుసుకోవచ్చు............
అతడిని నీవు నీ వద్దకు పిల్చుకోగలవు............

**35. కొంచెం ఆలోచించు ?!!!**

నీకు ఈ విషయాలు తెలుసా.......... నీవు ఒక పుణ్యాత్మవు.........
నీ పుణ్య శక్తి అనేక ఆత్మల భాగ్యాన్ని తయారు చేయగలదు.........
నీ పుణ్య కర్మలే ఈ ప్రపంచానికి ఆధారము...........
నీ మనసు, మాట, కర్మల ద్వారా పుణ్య ఖాతాను పెంచుకుంటూ పో..........
నీ పుణ్యము ఆపత్కాలములో, విఘ్నాల సమయములో నీకు పనికి వస్తుంది........

**36. కొంచెం ఆలోచించు ?!!!**

చాలా రోజుల తర్వాత నీ సంతోషపు రోజులు వచ్చాయి...........
ఈ రోజులలో నీ జీవితాన్ని సంతోషాలతో ఎలా నింపుకుంటున్నావు.........
ఇప్పుడు కూడా నీవు సంతోషాల భండారముగా (ఖజానాగా) కాకుంటే...........
రాబోయే ఆపత్కాలములో నీవు సంతోషాన్ని ఎలా పంచగలవు.........

**37. కొంచెం ఆలోచించు ?!!!**

నీకు ఈ విషయాలు తెలుసా........ స్వయం భగవంతుడే నిన్ను ఆహ్వానించాడు........
ఎందుకంటే నీకు తన సర్వస్వమును ఇచ్చుటకు............
నీతో ఏదో మహత్తర కార్యమును చేయించుటకు..............

అంతేకాక నిన్ను ఈ విశ్వ గగనములో ప్రకాశింప చేయాలనుకుంటున్నాడు..........

నీ ప్రకాశాన్ని పెంచుకుంటే ప్రపంచమంతా ప్రకాశిస్తుంది............

## 39. కొంచెం ఆలోచించు ?!!!

నీకీ విషయాలు తెలుసా.......... నీ ఒక్కొక్క సెకండు ఒక సంవత్సరానికి సమానము..........

ఇందులో నీవు విశ్వ చక్రవర్తి పదవిని ప్రాప్తి చేసుకొను భాగ్యాన్ని తయారు చేసుకోవచ్చు..........

నీవు నీ అమూల్యమైన సమయాన్ని ఎలా గడుపుచున్నావు...........

## 39. కొంచెం ఆలోచించు ?!!!

నీవు ఎవరు............ నీవు కల్పవృక్షానికి మూలము, సృష్టికి ఆధారము..........

నీ ప్రతి కర్మ మరియు ప్రతి సంకల్పము యొక్క ప్రభావము మొత్తము సృష్టి పై పడ్తుంది...........

కనుక స్వయాన్ని శ్రేష్ఠంగా లేక శక్తిశాలిగా చేసుకోండి..............

నీవు కదిలితే జగమంతా కదులుతుంది..............

నీవు నవ్వితే జగమంతా నవ్వుతుంది.............

## 40. కొంచెం ఆలోచించు ?!!!

స్వయం భగవంతుడే నిన్ను గౌరవిస్తున్నాడు.........

కనుక నీవు మనుష్యులు గౌరవించాలని ఎందుకు కోరుకుంటున్నావు..............

నీకేం కావాలనుకున్నా భగవంతునితో ప్రాప్తి చేసుకోగలవు...........

మనుష్యుల నుండి ప్రాప్తి చేసుకోవాలనే కోరిక ఎందుకుంచుకుంటావు...........

## 41. కొంచెం ఆలోచించు ?!!!

ఎవరైతే నిన్ను వికారాల జ్వాల నుండి బయటకు తీసి తన శీతల ఛాయలో కూర్చోబెట్టుకున్నారో.........



ఎవరైతే నీ కన్నీటిని తుడిచారో, ఎవరైతే నీ జీవితములో నీకు సత్యమైన ఆధారమునిచ్చారో.......... అతడిని నీవెలా మర్చిపోతావు?..............

## 42. కొంచెం ఆలోచించు ?!!!

ఏ భగవంతుడినైతే ఒక్క క్షణము దర్శించుకొనుటకు నీవు నీ సర్వస్వము త్యాగము చేయుటకు సిద్ధముగా ఉండినావో.............

ఆ భగవంతుని పొంది, అతడిని నీవానిగా చేసుకొని నీవు ఈ ప్రపంచములో ఇంకా ఏమి పొందాలని అనుకుంటున్నావు........

ఈశ్వరీయ ప్రాప్తులు కావాలనుకుంటే ప్రాపంచిక పేరు ప్రతిష్ఠలు, పదార్థాల ప్రాప్తులు కావాలనే కోరికను త్యాగము చెయ్యి.................

## 43. కొంచెం ఆలోచించు ?!!!

నీకు తోడుగా ఎవరున్నారు! నీ జతలో ఉంటానని నీకు వాగ్దానము చేసిందెవరు........

నీ జీవిత నావకు నావికుడెవరు............

అతని ఛత్రఛాయలో ఉంటున్నా, నీవు అతడినెలా మరచిపోతున్నావు?..........

## 44. కొంచెం ఆలోచించు ?!!!

భక్తిమార్గములో నీవు భగవంతునికి ఏమేమి ప్రమాణాలు చేశావు............

వాటిని నీవెలా పూర్తి చేస్తున్నావు...............

భగవంతుడు నీ స్నేహితుడై వచ్చాడు...............

వారి స్నేహితము ద్వారా నీవు ఏ లాభము పొందుతున్నావు?...........

## 45. కొంచెం ఆలోచించు ?!!!

నీవు ఈ ప్రపంచానికే నూర్(కాంతివి)..........

నీ ద్వారానే ఈ ప్రపంచము ప్రకాశిస్తూ ఉంది..........

నీ వలననే ఇక్కడ ఇంకా సచ్చరిత్ర ఉంది............

నీవు లేకుంటే ఈ ప్రపంచము నిర్జనంగా అయిపోతుంది............

నీకు ఇంతటి నషా ఉందా?.............

**46. కొంచెం ఆలోచించు ?!!!**

నీవు వేలాది సంవత్సరాల నుండి ఎదురు చూసిన రోజులు ఇప్పుడు నీ ముందుకు వచ్చేశాయి..........

నీవు భక్తిలో ఏమేమి కోరుకున్నావో వాటన్నిటిని ఇప్పుడు బాబా నీకిచ్చేశాడు............

ఇప్పుడు లభించిన సువర్ణ సమయంలో నీవు నీ భాగ్యాన్ని ఎలా తయారు చేసుకుంటున్నావు...........

**47. కొంచెం ఆలోచించు ?!!!**

ఎవరైతే నీ జీవితములో సంతోషాల ద్వారము తెరిచారో...........

ఎవరైతే నీ బరువంతా తొలగించి డబల్‌లైట్‌గా చేశారో.............

ఎవరైతే నీకు సుఖాల ఖజానానిచ్చారో...........

అతడిని మరచి నీవు ఎవరిని స్మృతి చేస్తున్నావు..........

**48. కొంచెం ఆలోచించు ?!!!**

నీ పై ఎంత గొప్ప బాధ్యత ఉంది..........

నీవు ఈ విశ్వానికి పవిత్ర వైబ్రేషన్లు ఇవ్వాలి, నీవు ప్రకృతికి బలమివ్వాలి.............

నీవు అనేక ఆత్మలకు సహాయము చెయ్యాలి..........

చిన్న చిన్న బాధ్యతలకు నీవెందుకు కుంగిపోతావు.............

భారమంతా తండ్రికిచ్చి నీ విశాల బాధ్యతను నిభాయించు............

ప్రసన్నముగా ఉండి, ప్రసన్నముగా చేయడము - ఇదే ఆశీర్వాదాలు ఇవ్వడము మరియు తీసుకోవడము



**49. కొంచెం ఆలోచించు ?!!!**

నిన్ను సమయమేమి కోరుతూ ఉందో తెలుసా........

ఇప్పుడు నిర్లక్ష్యపు నిద్రను వదిలి నీ లక్ష్యాన్ని దృఢముగా చేసుకో..........

సమయం ఛాలెంజి చేస్తూ ఉంది, త్వరగా ఫరిస్తాగా తయారు కా...........

భక్తులు నీ కొరకు వేచి ఉన్నారు.............

నీవు విశ్వ రక్షకునిగా తయారవ్వాలి...........

**50. కొంచెం ఆలోచించు ?!!!**

నీవు ఏ మార్గములో ప్రయాణిస్తున్నావో............

అది అత్యంత సుఖమునిచ్చే మార్గము..........

కాని ఇది గుర్తుంచుకో - కంటకాల దారి దాటిన తర్వాతనే సుఖమునిచ్చే దారి ప్రాప్తిస్తుంది..............

దారిలోని ముళ్లను చూచి దారిని మార్చుకోకు..............

వాటిని బాగా నలిపి ఒక క్రొత్త దారిని నిర్మించు..............

**51. కొంచెం ఆలోచించు ?!!!**

ఎవరైతే సదా సాక్షిగా ఉంటారో, వారే తండ్రి తోడును అనుభవము చేయగలరు..........

సాక్షి స్థితియే సంపూర్ణతకు సమీప స్థితి...........

స్మృతి స్వరూపముగా ఉన్నవారే సాక్షిగా ఉండగలరు.........

సాక్షి భావముతో మీ కర్తవ్యాన్ని పూర్తి చెయ్యండి........

సాక్షి అనగా మనస్సులో ప్రశ్నలు ఉత్పన్నము కారాదు..........

సాక్షిగా ఉంటే నిస్సంకల్ప స్థితి వస్తుంది, అంతేకాక శక్తులు పెరుగుతాయి..........

తమ సమయము, సంకల్పము, శ్వాస మరియు తనువు,మనస్సు, ధనములను సఫలము చేసుకుని పదమరెట్ల సఫలతను అనుభవము చేయండి

## 52. కొంచెం ఆలోచించు ?!!!

అతీంద్రియ సుఖము అన్ని ప్రాపంచిక సుఖాల కంటే గొప్పది...........
ఎవరికి అతీంద్రియ సుఖముంటుందో, ఆ ఆత్మ తృప్తిగా ఉంటుంది,
ఇచ్ఛా మాత్రం అవిద్యగా ఉంటుంది..........
ఎవరైతే ఇంద్రియ సుఖాలకు దూరముగా ఉంటారో, వారికే అతీంద్రియ సుఖము లభిస్తుంది............
ఏదైనా కర్మేంద్రియపు సుఖమును కోరుట అనగా అతీంద్రియ సుఖము నుండి వంచితమగుట.........

## 53. కొంచెం ఆలోచించు ?!!!

నీ పరమపిత నిన్ను ఎలా చూడాలనుకుంటున్నారు..........
నీవు అతడి ఆశా నక్షత్రానివి............
ప్రపంచమంతా నీ స్వరూపములో నీ పరమపిత యొక్క శోభను మరియు మెరుపును,తళుకును చూస్తుంది.............
కనుక నీ మాటలను, ఆలోచనలను, కర్మలను, స్వభావ-సంస్కారాలను అలా తయారు చేసుకోండి...........

## 54. కొంచెం ఆలోచించు ?!!!

నీవు ఈ విశ్వ డ్రామాలో హీరో పాత్రధారివి..........
నీవు ఎలా పాత్ర చేస్తావో, అలాగే అందరూ అనుకరిస్తారు..........
నీ శ్రేష్ఠ కర్మలు పూర్తి విశ్వానికి విధానంగా అవుతాయి...........
ఈ స్మృతి ద్వారా కర్మలు చేస్తున్నావా............

## 55. కొంచెం ఆలోచించు ?!!!

ఏ వ్యక్తి అయితే కర్మ మరియు యోగముల బ్యాలన్స్ ఉంచుతారో, వారికి కర్మలు భారమనిపించవు....... కర్మలు అతనికి సుఖమునిస్తాయి అంతేకాక అతని కర్మల ద్వారా ఇతరులకు కూడా సుఖము లభిస్తుంది........ కనుక కర్మ



యోగులు కండి - నేను ఆత్మను, ఈ దేహము ద్వారా చేయించేవాడిని లేక బాబా నా ద్వారా చేయిస్తున్నారు...........
ఈ స్మృతి ద్వారా స్వయాన్ని బాబాతో సంయుక్తముగా అనుభవము చేస్తూ కర్మలు చెయ్యండి...............
ఎవరైతే కర్మయోగులుగా ఉంటారో, వారికి కర్మభోగము కష్టమునివ్వదు...........

## 56. కొంచెం ఆలోచించు ?!!!

నీవు దు:ఖహర్త - సుఖకర్త అయిన తండ్రి సంతానానివి.......
నీవు దు:ఖమును ఇచ్చి పుచ్చుకుంటే నిన్ను దు:ఖహర్త - సుఖకర్త పుత్రుడవని ఎవరంటారు.......
నీవు ఇతరుల దు:ఖాన్ని హరించాలి, నీవు విశ్వము పై సుఖమును వర్షించాలి............
అప్పుడే భక్తిలో భక్తులు నిన్ను కూడా దు:ఖహర్త-సుఖకర్తగా భావించి పూజిస్తారు.............
నీవు చాలా సమయము నుండి దు:ఖము నుండి ముక్తముగా ఉన్నప్పుడే, నీవు ఇక్కడ మహోన్నత కార్యము చెయ్యగలవు............
స్వయాన్ని సుఖాల భండారముగా చేసుకోగలవు...........

## 57. కొంచెం ఆలోచించు ?!!!

నీవు మాస్టర్ రచయితవు.............
అనగా ఈ సమస్త రచనకు అధిపతివి.............
అధిపతివై బాబా వలె విశ్వమంతా తిరగండి, అందరిని పాలన చెయ్యండి...........

**బాబా - బాబా అంటే మాయ పారిపోతుంది,**
**నేను - నేను అంటే మాయ చంపేస్తుంది !**

ఎలాగైతే సూర్యుడు ప్రకటితమై సంపూర్ణ ప్రపంచములోని అంధకారమును సమాప్తము చేస్తాడో, అలా నీవు మాస్టర్ జ్ఞానసూర్యుడవై ప్రపంచములోని దు:ఖమును హరించు.........

గుర్తుంచుకో - నీ కిరణాలు ఇతరులకు ఛత్రఛాయను అనుభవము చేయిస్తాయి...............

## 58. కొంచెం ఆలోచించు ?!!!

భగవంతుని నుండి ఆహ్వానము, పిలుపు ఎప్పుడు వచ్చినా సదా సిద్ధముగా ఉండండి............

బాబా చేయు స్థాపనా కార్యములో ఏ సేవకైనా నీ అవసరము రావచ్చు............

అందువలన మానసిక బంధనములన్నిటిని తెంచేయండి............

అనాసక్త వృత్తి లేక సాక్షి భావమును అభ్యాసము చెయ్యండి..............

స్వయాన్ని ఎంత సంపన్నముగా చేసుకోవాలంటే ఏ జన్మలోనూ ఏ లోపమూ ఉండరాదు............

## 59. కొంచెం ఆలోచించు ?!!!

నీ ఈ జన్మ చాలా అమూల్యమైనది...........

ఎందుకంటే ఇప్పుడే పరమాత్మ ఆత్మలతో కలియుటకు వచ్చాడు.......

ఈ జన్మలో ఈశ్వరీయ మిలన సుఖమును ప్రాప్తి చేసుకోండి..............

జీవితమును వికర్మల నుండి, వికారాల నుండి ముక్తము చేసుకొని దాని ఆనందము తీసుకోండి...........

టెన్షన్ మరియు కోపము ద్వారా జీవితాన్ని విషపూరితము చేసుకోకండి...........

> బాబా ద్వారా పొందారు, పొందుతూనే ఉండండి కాని ఆత్మల ద్వారా తీసుకునే భావనను పెట్టుకోకండి, మాస్టర్‌దాతలై ఇస్తూ పోండి



## 60. కొంచెం ఆలోచించు ?!!!

గుర్తుంచుకోండి - మీ ఈశ్వరీయ ప్రేమ ఆత్మలను మాయ నుండి ముక్తము చేస్తుంది..........

మీ నిస్వార్థ స్నేహము ఆత్మలకు బలమునిస్తుంది...............

మీ నిర్మల ప్రేమ ఇతరుల మనస్సులలోని మలినాన్ని కడిగేస్తుంది...........

నీవు ప్రేమసాగరుని సంతానానివి, ప్రేమ భండారముగా కండి............

మీ మనస్సులో ఘృణ లేశమాత్రము కూడా ఉండరాదు.............

అప్పుడే నీవు అతీంద్రియ సుఖమును పొందగలవు.............

## 61. కొంచెం ఆలోచించు ?!!!

నీ మనోకామనలను బాబా ఎలా పూర్తి చేశారో, అలా భవిష్యత్తులో నీ భక్తుల మనోకామనలను పూర్తి చెయ్యాలని ఎందుకు మర్చిపోతున్నావు?..........................

నీ గొప్పతనాన్ని తెలుసుకుంటే గొప్పవాడిగా అయిపోతావు...................

ఈ మహోన్నత కార్యాన్ని చేయుటకు నీ క్షణిక మనోకామనలలో నీ అమూల్యమైన శక్తిని ఖర్చు చేయక శక్తులను పెంచుకో, ఇష్టాల నుండి, కోరికల నుండి ముక్తమై పో..................................

## 62. కొంచెం ఆలోచించు ?!!!

నీ మనస్సుకు, బుద్ధికి అధికారిగా అవ్వు..........

ఈ రెండు శక్తులు నీ డైరక్షన్ లేకుండా ఏ పని చెయ్యరాదు.............

నీవు ఈ స్థితిలో ఉన్నప్పుడే విశ్వకళ్యాణము జరుగుతుంది.................

అందుకు స్వయాన్ని శక్తిశాలిగా చేసుకో, అన్ని ఆధారాలను వదిలేయ్, స్వయాన్ని అన్ని బంధనాల నుండి ముక్తముగా చేసుకో, సంపూర్ణమవ్వాలని నీ అంతకు నీవు దృఢ ప్రతిజ్ఞ చేసుకో............

## 63. కొంచెం ఆలోచించు ?!!!

జీవితములో అన్నిటికంటే విలువైనది, మనిషి సంకల్పము మరియు విచారము..................................

సంకల్ప శక్తిని నష్టపరచుట అనగా నీ శ్రేష్ఠ భాగ్యాన్ని నష్టపరచుకొనుట.......

విచార శక్తిని దూషితము చేయుట అనగా జీవిత సంపదను నష్టపరచుకొనుట...................................

సంకల్పాన్ని మహాన్‌గా చేసుకుంటే జీవితము సంతోషమయమైపోతుంది, కర్మలలో సఫలత ప్రాప్తి అవుతుంది.

## 64. కొంచెం ఆలోచించు ?!!!

నీ వంటి గొప్ప భాగ్యశాలి ఈ ప్రపంచములో ఇతరులెవ్వరూ లేరు.........

ఎందుకంటే నీవు ఈశ్వరుని ఒడిలోకి వచ్చేశావు.........

నీవు సర్వశక్తివంతుని శరణులోకి వచ్చేశావు, నీవు భగవంతుని పాలనలో పాలింపబడుతున్నావు........

సదా అపారమైన సంతోషములో ఉండు, ఈర్ష్య మరియు ఘృణ నీ సంతోషాన్ని లాక్కోరాదు, పరచింతన నిన్ను ఉదాసునిగా చెయ్యరాదు...........

సంతోషము నీ స్వంత ఖజానా, ఆ ఖజానాను విశ్వమంతటా అందరికీ పంచు............

## 65. కొంచెం ఆలోచించు ?!!!

జీవితము ఒక నాటకము, ఇందులో ఆటలో వలె ఆనందము తీసుకో...........

అలా తీసుకొనుటకు సహజ భావముతో కార్యము చెయ్యండి........

సహజ రూపంతో వ్యవహారంలోకి రండి, సరళతతో సంబంధాలను

> విస్తారమును సారములో ఇముడ్చే ఇంద్రజాలమును
> నేర్చుకున్నప్పుడే తండ్రి సమానముగా కాగలరు !!



నిభాయించండి........

వ్యర్థ కోరికలను త్యాగము చేస్తేనే నీకు జీవితములో అత్యంత సుఖము ప్రాప్తిస్తుంది............

## 66. కొంచెం ఆలోచించు ?!!!

మనిషికి అన్నిటికంటే అధిక కష్టమునిచ్చేది, వారిలో దాగి ఉన్న వికారాలు.....

ఈ ప్రపంచములో నీకు శత్రువులెవ్వరూ లేరు, నీలోని వికారాలే నీకు అన్నిటికంటే పెద్ద శత్రువులు.........

అందువలన మనస్సును నిర్మలంగా చేసుకో, జీవితములో ఆనందము అనుభవించు............

## 67. కొంచెం ఆలోచించు ?!!!

ఎవరికైతే సర్వశక్తివంతుడు శక్తులను ప్రదానము చేశాడో, ఎవరి పై స్వయం భగవంతుని ప్రేమభరిత దృష్టి పడిందో, ఎవరి అంగాంగములో శక్తులు ప్రవహిస్తూ ఉంటాయో, వారు స్వయం ఎంత శక్తిశాలిగా ఉంటారు............

నీ శక్తులను తెలుసుకో, స్వయం సర్వశక్తివంతుడే నీ ఛత్రము(ఛత్రఛాయ).........

ఆ శక్తిని ఉపయోగించుకో, జీవితమును సరళంగా చేసుకో...........

## 68. కొంచెం ఆలోచించు ?!!!

ఎవరినైతే నీవు రెండు యుగాల నుండి కలవాలని కోరుతూ ఉండినావో, అతడు ఈరోజు నిన్ను కలియుటకు వస్తున్నాడు.................................

ఆ మిలనములో పరమ సుఖమును ప్రాప్తి చేసుకో................................

ఈ మిలనము ద్వారా నీ జోలెను నింపుకొనుటకు రోజంతా బాబా తన కిరణాలను నా పై ప్రసరింపజేస్తున్నాడు............................ నేను ఈ దేహములో

> ఎవరు సంక్లిష్టమైన పరిస్థితిలో కూడా శక్తిశాలులుగా
> ఉంటారో, వారే సూక్ష్మదేవతలు

ప్రకాశిస్తున్న కోహినూర్ వజ్రాన్ని............................... అని గుర్తుంచుకో!

**69. కొంచెం ఆలోచించు ?!!!**

స్వచ్ఛమైన బుద్ధి మాత్రమే జ్ఞానమును గ్రహించగలదు, అప్పుడే ధారణలు శ్రేష్ఠమవుతాయి...........

ఎక్కడ గ్రహణ శక్తి ఉంటుందో, అక్కడే ధారణ శక్తి ఉంటుంది.........

ఈశ్వరీయ నషాలో ఉండుట వలన బుద్ధి యొక్క గ్రహణశక్తి పెరుగుతుంది...........

అశరీరిగా అయితే ధారణ శక్తి పెరుగుతుంది.......

గుర్తుంచుకో - నీవు నీ పవిత్రతా స్థితిలో స్థితమైతే నీవు ప్రకృతిని ఎలా కావాలంటే అలా ఆజ్ఞాపించగలవు.......

**70. కొంచెం ఆలోచించు ?!!!**

బాబా వలె నీవు కూడా అవతరించిన ఆత్మవు, కనుక నీ జన్మ మరియు నీ కర్మ దివ్యము మరియు అలౌకికము............

నీవు బ్రహ్మ ముఖము ద్వారా జన్మించావు, కనుక నీ కర్మలు బ్రహ్మ సమానముగా ఉండాలి..............

నీవు బ్రహ్మ యొక్క మహోన్నత కులానికి చెందిన వాడివి.........

కనుక నీవు మహోన్నతమైన ఆత్మవు............

నీ కర్మలు కలియుగ మనుష్యుల కర్మల వలె ఉండరాదు...........

శ్రేష్ఠ స్థితిలో ఉండి కర్మలాచరిస్తే నీ కర్మలో దివ్యత వచ్చేస్తుంది..............

**71. కొంచెం ఆలోచించు ?!!!**

మనిషిలోని ఉల్లాస-ఉత్సాహాలు అతని మార్గములో వచ్చు విఘ్నాలను

> సంకల్పము మరియు స్వప్నమాత్రములో సంపూర్ణ పవిత్రతను
> కాపాడుకోవడమే అన్నింటికంటే గొప్ప వ్యక్తిత్వము



సులభంగా దాటిస్తాయి..........

బ్రాహ్మణులై ఉండి నీ జీవితములో ఉల్లాస-ఉత్సాహాలు లేకుంటే నీ జీవితము శ్వాస లేని జీవితమైపోతుంది......

ఉల్లాస-ఉత్సాహములుంటే జీవితయాత్రలో ఎప్పుడూ అలసట ఉండదు...........

**72. కొంచెం ఆలోచించు ?!!!**

ఏ మనిషి అయితే నిష్కామభావముతో కర్మ చేస్తాడో, అతని కర్మ దివ్యమైపోతుంది..........

ఆ కర్మలు మనిషిని బంధించవు.........

మంచి కర్మలలో కూడా ఆసక్తి లేక ప్రతి కర్మలో ఆనందమును అనుభవించువాడే సత్యమైన యోగి..........

**73. కొంచెం ఆలోచించు ?!!!**

ఈశ్వరీయ ప్రేమలో మగ్నమగుటే సంపూర్ణ జ్ఞానము........

ఏ యోగి అయితే జ్ఞానబలముతో తన బుద్ధిని అన్ని వైపుల నుండి సర్దుకుంటాడో, ఒక్కరితోనే స్థిరపరచుకుంటాడో అతడే సఫల యోగి........

ఒక్క తండ్రి ప్రేమయే నిర్మలమైనది, ఒక్కరి పైననే ప్రేమనుంచుకునే వారు అందరికీ సహజంగా ప్రియంగా అవుతారు.............

**74. కొంచెం ఆలోచించు ?!!!**

సంపూర్ణ సమర్పణతయే సంపూర్ణత..........

మనసును తండ్రి పై సంపూర్ణ సమర్పణ చేస్తే మనసు స్థిరముగా, నిశ్చింతగా, నిర్భయమైపోతుంది............

> సర్వ గుణాలను స్వయములో ప్రత్యక్షము చేసుకోండి - అప్పుడే
> ప్రత్యక్షత జరుగుతుంది !

కర్మలను సమర్పణ చేసినందున కర్మలు మహోన్నతమైపోతాయి......
ప్రతి అడుగులో సర్వస్వము సమర్పణ చేయుట అనగా "నాదంటూ ఏమీ లేదు" - ఇదే సత్యమైన రాజయోగము.........

## 75. కొంచెం ఆలోచించు ?!!!

త్యాగము ద్వారా జీవితములో సంతుష్టత పెరుగుతుంది......
త్యాగ పురుషుడు సదా నిర్భయంగా, నిశ్చింతగా ఉండగలడు.........
త్యాగము యోగులకు బలమునిస్తుంది.............
త్యాగము చేసిన తర్వాత త్యాగమును మర్చిపోవుటే సత్యమైన త్యాగము............
"నేను త్యాగము చేశాను" - దీని నుండి కూడా ఆత్మ ముక్తమైపోవాలి..........
ఈ 'మైపన్( నేను చేశాను అని అనుట )' త్యాగమును నష్టపరుస్తుంది.........
గుర్తుంచుకో - త్యాగము నిన్ను సంపూర్ణతా గమ్యము వైపు తీసుకెళ్తుంది...........

## 76. కొంచెం ఆలోచించు ?!!!

నీవు ఫరిస్తాగా కావాలనుకుంటున్నావా !
అలా అనుకుంటున్నావంటే నిజంగా నీవు మహాన్ ఆత్మవు, నీ పై బాబా ఛత్రఛాయ ఉంటుంది...............
ఎక్కడ సత్యమైన కోరిక ఉంటుందో, అక్కడ మార్గములోని కష్టాలు లెక్కలోకి రావు, అక్కడ ఎలాంటి సాకులు ఉండవు.............
ఈ ప్రపంచములో నాకు ఏదియూ పొందాలనే కోరిక లేదు అని జీవితములో తృప్తి చెందినవారే ఫరిస్తాగా కాగలరు.............

ఫస్టు రావడానికి - ఒక్క బాబా తప్ప మరెవ్వరూ
లేరు ఈ ఫాస్టు(వ్రతమును) పాటించండి



## 77. కొంచెం ఆలోచించు ?!!!

మాటలలో శక్తి ఖర్చవుతుంది. వ్యర్థ మాటలు మాట్లాడినా, ఎక్కువగా మాట్లాడినా శక్తి నష్టమైపోతుంది........
అందువలన ఎక్కువగా మాట్లాడే వ్యక్తి శ్రేష్ఠ చింతకునిగా కాలేడు, పరచింతకునిగానే ఉండిపోతాడు........
తక్కువగా మాట్లాడుట ద్వారా వాచా శక్తి జమ అవుతుంది. అందువలన వాణిలో(వాచాలో) ప్రభావము వచ్చేస్తుంది. దాని వలన ఆత్మిక సుఖము ప్రాప్తి అవుతుంది...............
తక్కువ మాట్లాడే వ్యక్తే బుద్ధివంతుడు.........

## 78. కొంచెం ఆలోచించు ?!!!

నీ ఆహ్వానము పై స్వయం భగవంతుడే వస్తూ ఉంటే, నీవు ఆహ్వానిస్తే ప్రపంచములోని వస్తువులు రావా.....
యోగయుక్తముగా ఉంటే ప్రాప్తులన్నీ నీ వెనుకనే వచ్చేస్తాయి...............

## 79. కొంచెం ఆలోచించు ?!!!

భగవంతుడు నిన్ను దేని కొరకు తనవాడిగా చేసుకున్నాడో, ఇప్పుడు నీవు అదే చెయ్యి........
ప్రపంచములో ఇతర జనులు చేస్తున్న పనులు చెయ్యకు, నీ పూర్వ జన్మలలో చేసిన పనులు చెయ్యకు............
నీ భక్తులు తృప్తి చెందే పనులు చెయ్యి, ఈశ్వరీయ కార్యమును ప్రత్యక్షము చేసే పనులు చెయ్యి, అప్పుడు నీ జీవితము సఫలమనబడుతుంది...........

## 80. కొంచెం ఆలోచించు ?!!!

నీవు ఇక్కడకు బంధనముల నుండి ముక్తమగుటకు వచ్చావు........
బాబా హృదయములో నిన్ను స్వచ్ఛమైన వజ్రముగా చేయుటకు తీవ్రమైన అభిలాష ఉంది.......

వారు కర్మకు అతీతముగా ఉంటూ కర్మలు చేస్తారు, వారి కర్మలు వారి లక్ష్యములో సహాయము చేస్తాయి..........
ఎవరైతే ఇలా కర్మలు చేయుట, కర్మలు చేయించు కళను నేర్చుకున్నారో వారే కర్మలను పుణ్యకర్మలుగా చేసుకుంటారు..............
స్వయాన్ని స్వయమే ముక్తము చేసుకోండి...........
ఎక్కడైనా చిక్కుకున్నావంటే నీ గమ్యము నుండి దూరమైపోతావు...........
మనసును బంధన ముక్తముగా చేసుకోండి, కర్మాతీత అవస్థ నీ సమీపానికి వచ్చేస్తుంది...........

## 81. కొంచెం ఆలోచించు ?!!!

ఈ ఈశ్వరీయ పరివారము కల్పములో ఒకేసారి స్వయం భగవంతుని ద్వారా రచించబడ్డుంది........
నీవు ఈ సర్వ శ్రేష్ఠ పరివారములో గౌరవము గల సభ్యునివి.........
పరస్పర స్నేహము, గౌరవము, సహయోగముల ద్వారా ఈ పరివారములో సుగంధమును వ్యాపింపచెయ్యి......
ఈ సుగంధము సమస్త ప్రపంచములో వ్యాపించి మనుష్యులకు లౌకికమంటే వైరాగ్యము కలగాలి...........

## 82. కొంచెం ఆలోచించు ?!!!

నీవు ఈ కనులతో భగవంతుని చూస్తావు కనుక ఈ ప్రపంచములో ఏమి చూస్తున్నా దాని చూచుటకు
ఎలాంటి అభిలాష ఉంచుకోకు..........
ఎందుకంటే వీటిని చూచుట వలన నీకు క్షణిక సుఖము లభిస్తుంది, అవినాశి సుఖము సమాప్తమైపోతుంది...........
ఇప్పుడు ఏది కనిపించదో దానిని చూడండి, ఏది జరగనున్నదో దానిని చూడండి, అప్పుడు మీ దృష్టి ఇతరులకు భిన్న భిన్న సాక్షాత్కారాలు చేయిస్తుంది........



## 83. కొంచెం ఆలోచించు ?!!!

ధైర్యము, సహనము, మానవ జీవితానికి అందము.........
ధైర్యము గల వ్యక్తి పరిస్థితుల ముందు తల వంచడు, పరిస్థితులను లొంగదీసుకుంటాడు...........
సహనము రాయల్ గుణము, తొందరపాటు సదా కార్యమును పాడు చేస్తుంది............
అందువలన సహనమును తోడుంచుకొని, ధైర్యముగా ఉండి ఈశ్వరుని జతను అనుభవము చెయ్యండి........

## 84. కొంచెం ఆలోచించు ?!!!

లక్ష్యము లేకుండా కర్మలు చేస్తూ ఉంటే, ఆ కర్మను మర్చిపోతారు..........
కర్మక్షేత్రములో లీనము కారు............
మనము ఫరిస్తాలుగా కావాలి - ఇదే మన లక్ష్యము..........

## 85. కొంచెం ఆలోచించు ?!!!

ఎవరి పై భగవంతుని దృష్టి ఉందో, వారి దృష్టి ఏ దేహధారి పైకి వెళ్లదు.......
నీ దృష్టిని జ్ఞానసూర్యుని జ్యోతి స్వరూపము పై నిలుపు అప్పుడు నీ మనసు ఎంత ఆనందముగా ఉంటుందంటే నీ ధ్యాస ఏ వ్యక్తి పై గాని, వస్తువు పై గాని ఆకర్షితము కాదు.............
నీ దృష్టి ఇలా అనాసక్తముగా, స్థిరముగా ఉంటే ఆ దృష్టి అద్భుతాలు చేస్తుంది, ఇతరులకు సాక్షాత్కారము చేయిస్తుంది...............

## 86. కొంచెం ఆలోచించు ?!!!

బాప్‌దాదా ప్రతిరోజు నిన్ను తన పవిత్ర హృదయములో దాచుకుంటారు..........
నీవు బాప్‌దాదా ఆశల కిరణానివి, నీవు భగవంతునికి కూడా గర్వకారణం...........
భగవంతుడు నిన్ను శక్తులు మరియు వరదానాలతో నింపుటకు

వస్తున్నారు.......
వారిని నీ కనులలో ఉంచుకో, అతడి స్మృతిలో మైమరచిపో........
నీకు అతడెంత సహాయము చేశాడో, అతడు నిన్ను ఎన్ని విధాలుగా రక్షించాడో, గుర్తు తెచ్చుకో............
మౌనంగా ఉండి నిరంతరము ఆ భగవంతునితో మిలనము చేస్తూ ఉండు............
అతడు కూడా నిన్ను కలుసుకొనుటకు వేచి ఉన్నాడు..........

## 87. కొంచెం ఆలోచించు ?!!!

నీవొక మహోన్నతమైన వ్యక్తివి, మహోన్నతమైన శక్తివి, నీ గుణాలు కూడా మందిరాలలో గాయనము చేయబడుతున్నాయి, పూజింపబడుతున్నాయి.........
నీ ఒక్కొక్క గుణము మరియు శక్తి అద్భుతము చేస్తున్నది, కనుక స్వయం నీవే ఇంకా ఎంత అద్భుతము చేయగలవో ఆలోచించు............
స్వయంను గుర్తించి అదే నషాలో ఉంటే అత్యంత పెద్ద పరిస్థితిని దాటుట కూడా నీకొక ఆట వలె ఉంటుంది.........
నిన్ను నీవు తెలుసుకుంటే ప్రపంచమంతా నిన్ను గుర్తిస్తుంది.............

## 88 & 89. కొంచెం ఆలోచించు ?!!!

జీవితములో సౌందర్యము శ్రేష్ఠ విచారాలలో ఉంది...........
శ్రేష్ఠ విచారాలు శ్రేష్ఠ స్వమానము ద్వారా ఉత్పన్నమవుతాయి...........
స్వమానము అభిమానాన్ని సమాప్తము చేస్తుంది........
స్వమానము జీవితాన్ని శక్తిశాలిగా చేస్తుంది........
ఎటువంటి పరిస్థితులలోనైనా శ్రేష్ఠ విచారాలను, శ్రేష్ఠ భావనలను విడనాడకు..........
మీ శ్రేష్ఠ భావనలు ఇతరుల బాధలను, దు:ఖాలను హరిస్తాయి...........



## 90 & 91. కొంచెం ఆలోచించు ?!!!

పవిత్రత నీకు గర్వ కారణము........
ఇదే నీ పర్సనాలిటీ........
దీనితోనే నీవు విశ్వములోని అంధకారమును దూరము చేస్తావు..........
నీవు సంపూర్ణ పావనంగా అవ్వాలి..........
నీ ప్రతి అడుగు నిన్ను ఆ గమ్యానికి సమీపంగా తీసుకెళ్లాలి, నీ మనసులో ఇదే శ్రేష్ఠమైన కోరిక ఉండాలి.....

## 92. కొంచెం ఆలోచించు ?!!!

నీవు లక్షలాది మనుష్యుల దు:ఖమును హరించాలి......
నీవు భగవంతుని బిడ్డవు............
స్వయంను ఖుషీ ఖజానాలతో నింపుకో..........
నీవు విశ్వమంతటికీ సంతోషాలను పంచాలి..........
ఎట్టి పరిస్థితులలోనూ నీ సంతోషాన్ని పోగొట్టుకోకు.........
గుర్తుంచుకో - భగవంతుని పిల్లలకు దు:ఖమా, భగవంతుని పిల్లలకు ఉదాసీనతా.......
పరచింతన లేక వ్యర్థ చింతనతో నీ ఖజానాలను ఖాళీ చేసుకోకు............

## 93. కొంచెం ఆలోచించు ?!!!

జీవితము గెలుపు-ఓటముల ఆట........
రెండిటిలో సమానంగా ఉండగలిగినవాడే యోగి........
జయించాలనే లక్ష్యముంచుకున్నా ఓటమిని అంగీకరించవలసి వస్తే అందుకు చాలా విశాల హృదయము అవసరము...........
ఓటమి మనిషిని అనుభవీగా చేస్తే, ఓడిపోయినా ధైర్యమును విడనాడకుంటే, ఓడిపోయినా అతడు రెండింతల ఉత్సాహముతో పని

చేస్తే అతడి జీవితములో సదా కొరకు విజయ ద్వారము తెరవబడే ఉంటుంది.........

**94. కొంచెం ఆలోచించు ?!!!**

ఏ మనిషి సుఖము కలిగించు మాటలు మాట్లాడలేడో, ఏ మనిషి అయితే మహాత్మలకు సన్మానమివ్వలేడో అతడు అహంకారమునకు మూర్తి అని సిద్ధమవుతుంది, అంధకారమును పూజించేవాడని అర్థమవుతుంది.... మాటలలో తేనెలొలకాలి, దృష్టి ద్వారా స్నేహము వర్షించాలి - ఇదే మహాన్ ఆత్మలకు శోభ.............

**95. కొంచెం ఆలోచించు ?!!!**

సృష్టిచక్రము ముందుకు తిరిగే కొలది పంచ వికారాల తుఫాను కూడా తీవ్ర వేగముతో నడుస్తుంది........
నలువైపులా వికారాలు ప్రకోపిస్తాయి. దీని ప్రభావము జ్ఞానీ ఆత్మల పై కూడా పడ్తుంది. ఎవరిలో ఏ వికారము అంశ మాత్రముండినా అది వంశమైపోతుంది.............
కనుక నాలో ఏ వికారపు అంశము కూడా లేదు కదా? అని చెక్ చేసుకోవాలి.......

**96. కొంచెం ఆలోచించు ?!!!**

నీవు సుఖమునిచ్చే దేవత అయిన సుఖ దేవుడవు...........
నీ మాటలు, వైబ్రేషన్లు దు:ఖమును హరించగలవు.......
సుఖమివ్వండి, ఎందుకంటే ఆత్మలు నీ వైపు ఆశతో, దాహముతో చూస్తున్నారు..............
అయితే ఎవరి మనసు శుభచింతనలతో నిండి ఉంటుందో వారే సుఖమునివ్వగలరు.............



**97. కొంచెం ఆలోచించు ?!!!**

ఈ ప్రపంచము ఒక నాటకము. నీవు అందులో హీరో పాత్రధారివి.........
ఈ నాటకములో అందరి పాత్ర నిశ్చతమై ఉంది......
నిశ్చితమైన పాత్రను తెలుసుకొని నిశ్చింతగా ఉండు, స్వయాన్ని పాత్రధారిగా తెలుసుకొని పాత్రను అభినయించు.........
సాక్షిగా ఉంటూ అందరి పాత్రను చూస్తూ ఉంటే స్థితి సదా ఏకరసంగా ఉంటుంది...........

**98. కొంచెం ఆలోచించు ?!!!**

నీ ఈశ్వరీయ ప్రేమ ఆత్మలను మాయ నుండి ముక్తులుగా చేస్తుంది..............
నీ నిస్వార్థ స్నేహము ఆత్మలకు బలమునిస్తుంది..............
నీ నిర్మలమైన ప్రేమ ఇతరుల మనసులలోని మైలను కడిగేస్తుంది..........
నీవు ప్రేమసాగరుని సంతానానివి, ప్రేమ భండారముగా తయారవ్వు,
నీ మనసులో లేశ మాత్రము కూడా ఘృణ ఉండరాదు, అప్పుడు
నీవు అతీంద్రియ సుఖాన్ని పొందగలవు.............

**99. కొంచెం ఆలోచించు ?!!!**

ఎవరైతే కర్మ మరియు యోగము బ్యాలన్స్ ఉంచుతారో, వారికి కర్మల భారము అనుభవము కాదు. కర్మలు స్వయం వారికి సుఖమివ్వడమే కాక వారి కర్మల ద్వారా ఇతరులకు కూడా సుఖము ప్రాప్తిస్తుంది. కర్మయోగులుగా కండి...........

నేను ఆత్మను, ఈ దేహము ద్వారా చేయించే యజమానిని అంతేకాక బాబా నా ద్వారా చేయిస్తున్నారు - ఈ స్మృతి ద్వారా స్వయంను బాబాతో కంబైండుగా ఉన్నానని అనుభవము చేస్తూ కర్మలు చేయండి. ఎవరైతే కర్మయోగిగా అవుతారో, వారికి కర్మభోగము కష్టమునివ్వదు............

## 100. కొంచెం ఆలోచించు ?!!!

"నేను ఎవరు" - మీ సత్య స్వరూపమును తెలుసుకొని లోపల దాగి ఉన్న "నేను"ను నష్టపరచండి. లేకుంటే ఒకరోజు ఈ "నేను" అనేది నిన్నే నష్టపరుస్తుంది...........

ఈ నేను అనేది మాయకు ద్వారము, మనసును భారీగా చేస్తుంది....... మనసులో టెన్షన్ మరియు డిస్టర్బెన్స్‌ను ఉత్పన్నము చేస్తుంది. 'నేను' అను స్థానములో బాబాను తీసుకురండి, ఈ ఈశ్వరీయ జీవితములోని సుఖమును ప్రాప్తి చేసుకోండి......